# మంత్రి మల్లారెడ్డికి కురుమ సంఘం మద్దతు



మంత్రి మల్లారెడ్డికి మద్దతు తెలుపుతున్న కురుమ సంఘం నాయకులు

**మేడ్చల్, నవంబరు 16:** కార్మిక శాఖ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి చామకూర మల్లారెడ్డికి మండల పరిధిలోని గౌడవెల్లి గ్రామానికి చెందిన కురుమ సంఘం ఏకగ్రీవంగా మద్దుతు తెలిపింది. నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడటమే కాకుండా సొంత నిధులను సైతం ప్రజల కోసం వెచ్చిస్తున్న మంత్రి మల్లారెడ్డి గెలిపించుకుంటామని చెప్పారు. ఈ మేరకు గౌడవెల్లి గ్రామానికి చెందిన కురుమ సంఘం సభ్యులు 100 మంది మంత్రి మల్లారెడ్డిని తన క్యాంపు కార్యాలయంలో గురువారం కలిసి, తమ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా కుర్మ సంఘం నాయకులు స్వామి, సాయి తదితరులు మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి గ్రామంలో నిర్మిస్తున్న బీరప్ప ఆలయానికి సంపూర్ణంగా సహకరిస్తున్నారన్నారు. అలాగే గ్రామ అభివృద్ధికి సొంత నిధులు వెచ్చిస్తున్నారన్నారు. అలాంటి వ్యక్తిని గెలిపించుకునేంటేనే భవిష్యత్‌లో ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. అలా కాదని వేరే పార్టీలకు చెందిన అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి ఆగిపోతుందన్నారు. గ్రామంలో కురుమ ఓట్లు 200 వరకు ఉంటాయని, మేమంతా ఆయనకే ఓటేయాలని తీర్మానించుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా కుర్మ రాములు బీఆర్‌ఎస్‌లో చేరగా మంత్రి మల్లారెడ్డి గులాబీ కండువా కప్పి, సాదరంగా ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో సంక్షేమం, అభివృద్ధి మరింత ముందుకు సాగాలంటే కారు గుర్తుకు ఓటేసి, బీఆర్‌ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కుర్మ సంఘం సభ్యులు ఏక్రగీవంగా మద్దతు తెలుపడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షుడు స్వామి, సాయి, సత్యనారాయణ, మాజీ సర్పంచ్ జగన్ రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రాజు, పీఏసీఎస్ చైర్మన్ రణదీప్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ యాదవ్, సింహాల్ యాదవ్, బీరప్ప, నర్సింహ, సత్యనారాయణ, వెంకటేశ్, దుర్గేశ్, రమేశ్, మల్లేశ్, పెంటయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ పార్టీలో చేరికలు

**శామీర్‌పేట, నవంబర్ 16:** మూడుచింతలపల్లి మండలం జగ్గంగూడ, సంపన్‌బోల్ గ్రామాలకు చెందిన పలువురు యువకులు, మైనార్టీలు గురువారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. నగరంలోని క్యాంపు కార్యాలయంలో వారికి పార్టీ కండువాకప్పి మంత్రి మల్లారెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం గెలుపునకు కంకణబద్ధులై పని చేయాలని సూచించారు. బీఆర్‌ఎస్‌కు మద్దతు ప్రకటిస్తు పార్టీ బలోపేతానికి పని చేస్తున్న ప్రతి ఒక్కరికి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను బాధ్యతగా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు విష్ణువర్ధన్‌రెడ్డి, హరిమోహన్‌రెడ్డి, కుమార్, టింకు, మైనార్టీ సోదరులు, గ్రామస్తులు పల్గొన్నారు.



బీఆర్‌ఎస్‌లో చేరిన జగ్గంగూడ-సంపన్‌బోల్ గ్రామాల యువకులు, మైనార్టీలకు పార్టీ కండువా కప్పి స్వాగతం పలుకుతున్న మంత్రి మల్లారెడ్డి.

# చెక్కు చెదరని క్యాడర్ బీఆర్‌ఎస్ సొంతం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి.పక్కన మేయర్ బుచ్చిరెడ్డి, కార్పొరేటర్లు.నాయకులు

**బోడుప్పల్, నవంబర్16:** చెక్కు చెదరని క్యాడర్ బీఆర్‌ఎస్ పార్టీ సొంతమని...లీడర్లుపోతే పార్టీకి జరిగే నష్టం ఏమీ లేదని ఒక్కరు పోతే నలుగురు లీడర్లు తయారవుతారని బోడుప్పల్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి అన్నారు.గురువారం పార్టీ కార్యాలయంలో మంద సంజీవరెడ్డి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి మేయర్ సామల బుచ్చిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ....బీఆర్‌ఎస్ కార్పొరేటర్లు బింగి జంగయ్యయాదవ్, దానగళ్ల అనితయాదగిరి, గుర్రాల రమావెంకటేశ్‌యాదవ్, జడిగె మహేందర్‌యాదవ్, రాసాల వెంకటేశ్‌యాదవ్ పార్టీ మారడం హేయమైన చర్యగా అభివర్ణించారు. గుర్తింపు తెచ్చిన పార్టీకి వెన్నుపోటు పొడుస్తూ పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డ తీరు గర్హనీయమన్నారు. ఆయా డివిజన్లలో బీఆర్‌ఎస్ పార్టీకి చెక్కు చెదరని క్యాడర్ ఉందని...లీడర్ మాత్రమే బయటకు వెళ్లారని, కార్యకర్తలు మాత్రం బీఆర్‌ఎస్‌వైపే ఉన్నారని స్పష్టం చేశారు. ముడుపులకు ఆశపడి సామాజిక వర్గంపేరును అడ్డుపెట్టుకుని కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న కార్పొరేటర్ల ఆయా డివిజన్లలో మరింత కసిగా పనిచేసి బీఆర్‌ఎస్‌ను పటిష్టం చేస్తామన్నారు. ప్రభుత్వ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష అని, మంత్రి మల్లారెడ్డికి భార్టీ మెజార్టీ సాధించి ఫిరాయింపులకు పాల్పడ్డ కార్పొరేటర్లకు గుణపాఠం చెబుతామని అన్నారు.

**పార్టీ ఫిరాయింపు నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారు: మేయర్**

బీఆర్‌ఎస్ గుర్తుతో కార్పొరేటర్ పదవి పొందిన వ్యక్తులు పార్టీకి వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్ పార్టీలో చేరడం దుర్మార్గం అన్నారు. తల్లిలాంటి బీఆర్‌ఎస్‌కు ద్రోహం చేస్తూ ఐదుగురు కార్పొరేటర్లు పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డ తీరు వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని మేయర్ బుచ్చిరెడ్డి అన్నారు. మంత్రి మల్లారెడ్డిని అభివృద్ధిని కొనియాడుతూ నిన్నటి వరకు ప్రచారం చేస్తూ ప్రతిపక్షపార్టీలను విమర్శించిన ఆయా కార్పొరేటర్లు ముడుపులకు అమ్ముడుబోయారని, ప్రజలు ఈ విషయాన్ని నిశితంగా గమనిస్తున్నారని మేయర్ వ్యాఖ్యానించారు. బీఆర్‌స్‌కు సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష అని, పార్టీకి లీడర్ మారిన క్యాడర్ మారరని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, కార్పొరేటర్లు కొత్త చందర్‌గౌడ్, సింగిరెడ్డి పద్మారెడ్డి, సీసా వెంకటేశ్, సుమన్ నాయక్, చీరాల నర్సింహ, కోఆప్షన్ సభ్యులు దత్తాత్రేయశాస్త్రి, నాయకులు రవిగౌడ్, రాంచంద్రారెడ్డి, జంగారెడ్డి, శేఖర్‌రెడ్డి, చక్రపాణిగౌడ్, కృపాసాగర్, బొమ్మక్ బాలయ్య, శ్రీధర్‌గౌడ్, జక్కరాంలు,ప్రతాప్‌రెడ్డి, చంటి శ్రీను, చిన్నింగలకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పథకాలు లబ్ధిదారులకు అందించాలి

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 16:** ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడంలో అధికారులు కీలకపాత్ర పోషించాలని చౌదరిగూడ ఎంపీటీసీ పులికంటి భాస్కర్ రెడ్డి సూచించారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం గురువారం జరిగింది. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరా సంక్రమంగా జరిగేలా, తాగునీటి అందిరికి అందించేలా కృషి చేయాలన్నారు. అధికారులు ప్రజానిధులు సమన్వయంతో అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో అరుణ, ఎంపీవో నందకిశోర్, అధికారులు, సర్పంచ్‌లు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న భాస్కర్ రెడ్డి

# విద్యార్థి దశలోనే నైపుణ్యాలను పెంపొందించుకోవాలి



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న క్వాలిజియల్ గ్రేస్ హప్పర్ సెంటర్ ఎక్స్‌లెన్స్ ప్రతినిధి మధుమూర్తి, ప్రిన్సిపాల్ మాధవీలత



హాజరైన విద్యార్థినులు

**మేడ్చల్, నవంబరు 16:** విద్యార్థి దశలోనే నైపుణ్యాలను పెంపొందించుకోవాలని లీడ్ ఇండియా ప్రతినిధి మధుమూర్తి సూచించారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం క్వాలిజియల్ గ్రేస్ హప్పర్ సెంటర్ ఎక్స్‌లెన్స్‌ను ప్రిన్సిపాల్ మాధవీలత ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తాము ఎంచుకున్న రంగంలో లోతుగా అధ్యయనం చేయాలని, అందుకు సంబంధించిన అన్ని నైపుణ్యాలపై పట్టు సాధించాలన్నారు. సీవోఈ హెచ్‌ఆర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీరామ్ మాట్లాడుతూ ఈ కేంద్రం విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. నూతన ఆవిష్కరణలు, పరిశ్రమలకు అవసరమైన పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి అవసరమైన పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. ప్రిన్సిపాల్ మాధవీలత మాట్లాడుతూ సీఎంవో నిర్దిష్ట రంగంలో పరిజ్ఞానం, నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి, నూతన ఆవిష్కరణలకు అవసరమైన పరిజ్ఞానాన్ని నిపుణులు అందజేస్తారని, విద్యార్థినులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీవోఈ ప్రతినిధులు ధిలేశ్వర్, హెచ్‌వోడీలు, డైరెక్టర్లు పాల్గొన్నారు.


**Format C-1**

(for Candidate to publish in Newspapers, TV)

**Declaration about Criminal Cases**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of the candidate: **CH.MALLA REDDY,** R/o. H.No.1-03- 057, Jayanagar Colony, New Bowenpally, Secunderabad- 500 011.

Name of political party: **"BHARAT RASHTRA SAMITHI"**

Name of Election: **GENERAL ASSEMBLY ELECTIONS -2023**

*Name of Constituency:

**043 - MEDCHAL ASSEMBLY CONSTITUENCY.**

**I CH. MALLA REDDY,** (name of candidate) a Candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

**(A) Pending Criminal Cases**

| Sl. No. | Name of the Court | Case No and dated | Status of Case (S) | Sections (s) of Acts Concerned and brief description of offence (s) |
|---|---|---|---|---|
| 1. | Hon'ble VIII Metropolitan Magistrate, Medchal | 973/2022 | Pending | 342, 353, 201, 203, 504, 506, 379/ RW 34 IPC Allegation in the complaint was wrongful confinement, Assult, False infor mation Insult, Criminal Intimidation & theft |
| NIL | NIL | NIL | NIL | NIL |
| NIL | NIL | NIL | NIL | NIL |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of the Court & date(s) of order (s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| NIL | NIL | NIL | NIL | NIL |
| NIL | NIL | NIL | NIL | NIL |
| NIL | NIL | NIL | NIL | NIL |

* In the case of election to council of States or election to Legislative council by MLAs/ mention the election concerned in place of name of constituency

**Sd/- (CH. MALLA REDDY)**